RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 51 పేజీలు - 08 ఆదివారం 18 జనవరి 2026

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

### - విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితు లయ్యారు. లాజిస్టిక్స్ ఎడిగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరా బాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అఎఅ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీని వాసులు బదిలీ అయ్యారు.

## తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ




**తొలి అక్షరం/కోల్‌కతా,జనవరి 17:** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభు త్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మిగతా2లో...



## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

### - నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం

**తొలి అక్షరం/అమరావతి,జనవరి 17:** ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించ డమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరను న్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు మిగతా2లో...

## పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు



- పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్
- బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం
- పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం
- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,జనవరి 17:** దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. మిగతా2లో...

## పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

- ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి
- పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా జిల్లాల పునర్విభజన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన పాలమూరు రంగారెడ్డి మిగతా2లో...



## మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

- రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. మిగతా2లో...

## లక్కీడ్రాల పేరుతో మోసాలు

- అలాంటి వారిని బొక్కలో తోస్తాం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- నగరపోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక



2లో

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

- సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి



2లో

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రథమార్థంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షీదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షీదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్దిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహి ంచారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు దగ్గరపడుతున్న ఘడియలు

## భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు ప్లాన్



**తొలి అక్షరం/వరంగల్,జనవరి 17:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంటిల్లిపాది తరలివెళ్లి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర సమీపిస్తున్న వేళ ఇప్పటికే చాలా మంది భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో మహాజాతర జరగనుండగా భక్తులను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు సమాయత్తం అవుతున్నారు. జాతర జరిగే మూడు రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాల మీదుగా మేడారానికి భక్తులతను సురక్షితంగా తరలించేందుకు భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి మొదలై జాతర మొదలు ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు. 8 రోజుల పాటు భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 340 బస్సులను సిద్ధం చేశారు. రోజుకు సుమారు 50 ట్రిప్పులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇందుకు నాలుగు టికెట్ కౌంటర్లను ఏర్పా టు చేస్తున్నారు. సకాలంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో గతంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. ఫలితంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు తరలివెళ్లడంతో అతి తక్కువ మంది ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ జాతరలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న తరహాలోనే సూపర్ లగ్జరీ బస్సులు మినహా ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీల్లో మేడారానికి తరలివెళ్లే భక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# లక్కీడ్రాల పేరుతో మోసాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

# ఏప్రిల్ కోటా సేవల విడుదలకు రంగం సిద్ధం

## - 19న విడుదల చేయనున్న టిటిడి

**తొలి అక్షరం/తిరుమల,జనవరి 17:** భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అదె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

# పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి అందాల్సిన అవసరాలను వివరించాలన్నారు. కేసీఆర్ పరిపాలన, వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూబ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వెల్లడించారు. దీంతోపాటు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు. ఒకప్పుడు తీవ్రంగా వెనుకబడిన నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్న నల్లగొండ జిల్లాకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరును పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. గతంలో టీయూఎఫ్ఐడీసీ , పురపాలక శాఖ ద్వారా గతంలో అనేక వందల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

**తొలి అక్షరం/వరంగల్,జనవరి 17:** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్దాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేండ్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండాను ఎగిరేస్తాం

- జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వెల్తురి నగేష్



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 17: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీపై జనసేన పార్టీ జెండాను ఎగిరేస్తామని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తూరి నగేష్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి నగేష్ మాట్లాడుతూ. జన సేన పార్టీ అధినేత,ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు,సిద్ధాంతాలు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి గడపకు తీసుకెళ్లడానికి నిరంతరం పనిచేస్తానని,యువత జనసేన పార్టీ వైపు చూస్తున్నారన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డుల్లో జన సేన పార్టీ పక్షాన బరిలో ఉంటారని తెలిపారు. జనసేన పార్టీ అంటేనే ప్రజా సమస్యలపై పోరాడటానికి పుట్టిందని అధినేత పవన్ కళ్యాణ్ కు పార్టీ కంటే ప్రజలే ముఖ్యమని, అలాంటి గొప్ప నాయకుడి నాయకత్వంలోయువత పనిచేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు జనసేన పార్టీకి అండగా నిలిచి జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ నాయకులు గాడి పెల్లి సంతోష్, మహేందర్,లక్ష్మణ్,సాయిరాం, సునీల్,యోగేష్,నగేష్,అజయ్, సాయి పాల్గొన్నరు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 17: తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమల చారి ఇటీవల గుండెపోటుతో మరణించారు.వారి కుటుంబ దినస్థితి చూసి నవయుగ యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ గౌడ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.స్పందించిన దాతలు, గ్రామస్తులు ముందుకొచ్చి తమ వంతు సమకూర్చిన రూ. 32 వేల నగదును శనివారం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, షాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తిరుమల చారి అకాల మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న కొర్పోల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా ఆత్మకూరు సతీష్

- ఉపాధ్యక్షులుగా పడాల పెద్ద రాజు,పులి రంజిత్‌ల ఎన్నిక



తొలి అక్షరం/నెక్కొండ జనవరి 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాదాసు రవి, కార్యదర్శి పడాల రవికుమార్,కోశాధికారి బొల్లం రాములు ఆధ్వర్యంలో చిన్న కొర్పోల్ గ్రామంలో నూతన మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నుకోవడం జరిగింది. చిన్న కొర్పోలు గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గా ఆత్మకూరి సతీష్, ఉపాధ్యక్షులు గా పడాల రాజు, పులి రంజిత్, కార్యదర్శి ఆత్మకూరు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు సారయ్య, కోశాధికారి గజ్జల గోపాల్, సహాయ కోశాధికారి ఆత్మకూరు సారంగపాణి, ఆర్గనైజర్ గజ్జెల సంతోష్, సహాయ ఆర్గనైజర్ గజ్జెల సతీష్ కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ ఐ సి , ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, సాంబయ్య పడాల చిన్న రాజకుమార్,ఆత్మకూరు రాంబాబు, సలహాదారులు గై సంపత్, పులి రాజు,ఆడిటర్ గజ్జల సంపత్ గా పై వ్యక్తులను నూతన కమిటీ సభ్యులుగా మండల సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షులు మాదాసు రవి, మాట్లాడుతూ గత కొంత కాలంగా సంఘం కమిటీ లేనందున జరిగిన కొన్ని ఇబ్బందుల దృష్టా మాట్లాడడం జరిగింది. ఇక నుండి సంఘం కమిటీ సభ్యులందరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటు ఐకమత్యంగా ముందుకు సాగాలని మాట్లాడుతూ చిన్న కొర్పోలు గ్రామంలో అందరు ఐక్యతతో ఉంటు మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కూడా చేపట్టాలని అది అందరి ఐకమత్యంతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని మాట్లాడం జరిగింది అన్ని విషయాలలో ఎల్లప్పుడు మండల సంఘం మీకు తోడుగా ఉంటుందని మండల సంఘం నుండి గ్రామ సంఘంనకు హామీ ఇవ్వడం జరిగింది.



# అలకుంట్ల వెంకటయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

- గండు నాగన్న, గుండ్రపల్లి దేవేందర్, రవీందర్, ఓర్సు కొమురయ్య
- శివరాత్రి ఎల్లేష్, వల్లేపు రాజుల సేవ భావం
- ఇనుగుర్తి వడ్డెర కాలనిలో మానవత్వానికి చిరునామా
- దుఃఖిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్న భరోసా
- కష్టకాలంలో పార్టీ నేతల చేయూత



తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 17: ఇనుగుర్తి వడ్డెర కాలనిలో ఇటీవల మృతిచెందిన అలకుంట్ల వెంకటయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, గుండ్రపల్లి రవీందర్, ఓర్సు కొమురయ్య, శివరాత్రి ఎల్లేష్, వల్లేపు రాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుమారులైన అలకుంట్ల కుమారస్వామి, చిన్న కుమారుడు కుమార్ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇస్తూ తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కష్టసమయంలో పార్టీ తరఫున సహాయ సహకారాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు. దుఃఖంలో ఉన్న కుటుంబానికి సానుభూతితో పాటు సహాయహస్తం అందించిన ఈ కార్యక్రమం వడ్డెర కాలనిలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. స్థానికులు BRS నాయకుల సేవాభావాన్ని అభినందించారు.

# ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువత ఉత్సాహం - సంప్రదాయాలకు పునరుజ్జీవనం

ముగ్గులు-క్రీడలు-పోటీలు.. ప్రతి ఇంటా సంక్రాంతి శోభ

పోలీసులు, ప్రజాప్రతినిధుల పాల్గొనడం.. కార్యక్రమానికి ప్రత్యేక గౌరవం

విజేతలకు మెమొంటోలు - యూత్ అసోసియేషన్‌కు విలువైన క్యారమ్ బోర్డు బహూకారం





తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 17: ఇనుగుర్తి మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబురాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. ముగ్గుల పోటీలు, షటిల్, క్యారమ్ బోర్డు, చెంచా పరుగు పందెం వంటి సంప్రదాయ--వినోదాత్మక క్రీడలు ప్రజల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇనుగుర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంగరాపు కరుణాకర్, సర్పంచ్ తమ్మడపెల్లి కుమార్, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి హాజరై పోటీలను పరిశీలించారు. వార్డు సభ్యులు నుర్జహన్ రహీమ్, వేముల శ్రీనివాస్, నద్దునూరి ప్రశాంత్, గోపాన్ దాస్ కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108) తదితరులు పాల్గొని యువతను ప్రోత్సహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సన్ షైన్ హాస్పిటల్ యాజమాన్యం డా. వేములపల్లి నరేష్ కుమార్ దంపతులు, అలాగే దార్ల రామ్మూర్తి వారి కుమారుడు చంద్రశేఖర్ జ్ఞాపకార్థంగా మెమొంటోలను అందజేశారు. అలాగే 11వ వార్డు సభ్యులు ఎండీ నుర్జహన్ రహీం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్‌కు సుమారు రూ. 5 వేల విలువైన క్లబ్ క్యారమ్ బోర్డును బహూకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు దార్ల భాస్కర్, బేతమల్ల మధు, కొరవి కోటి, భూపతి భరణి, చిట్టీమల్ల ఆశోక్, బేతమల్ల సురేష్, మోటమారి సాయి కిరణ్, భూపతి సంజీవ్‌తో పాటు గ్రామ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబురాలకు జీవం పోశారు.

# నైనాల గ్రామంలో కీ.శే. పెరుమాండ్ల జగన్నాథం స్మృతికి అంకితంగా సాంస్కృతిక వైభవం

- గ్రామీణ సంస్కృతి, కళలకు వేదికగా నైనాల
- ప్రముఖ నాయకుల సమక్షంలో ఘనంగా బహుమతుల ప్రదానం
- జగన్నాథం సేవలను స్మరించుకున్న గ్రామ ప్రజలు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 17: నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో కీ.శే. పెరుమాండ్ల జగన్నాథం జ్ఞాపకార్థంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామాన్ని పండుగ వాతావరణంతో నింపాయి. గ్రామీణ కళలు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమం అంగరంగ వైభోగంగా సాగింది. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ రెడ్డి హాజరై మాట్లాడుతూ, కీ.శే. జగన్నాథం గ్రామ అభివృద్ధి, సామాజిక సేవల్లో చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా గ్రామ సర్పంచ్ యాసం రమేష్ సంధ్య, మాజీ జడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, పెరుమాండ్ల తిలక్ బాబు, బాణాల యాకయ్య, తోట నరసయ్య పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చారు. అలాగే యాసం యాకయ్య, పెరుమాండ్ల జగన్ బాబు, 7వ వార్డ్ మెంబర్ ఆకుల జ్యోతి మల్లేష్, తోట రమేష్, వార్డ్ మెంబర్ గట్టయ్య, రామరాజు, సమ్మయ్య, హెచ్. అలివేలు, నరేందర్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బొడ్డు రవి, యుగంధర్, నాగేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా ఈ సాంస్కృతిక కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కీ.శే. పెరుమాండ్ల జగన్నాథం స్మృతిని చిరకాలం నిలిపేలా ఈ కార్యక్రమం గ్రామ చరిత్రలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందడుగు వేస్తు గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా లక్ష్యం

- సర్పంచ్ కాసాని హరీష్ యాదవ్





పెద్దవంగర జనవరి 17(తొలి అక్షరం): మండలం లోని కన్వాయి గూడెం గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. మన ఊరి బాగు కోసం చేపట్టాల్సిన పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై వార్డు మెంబర్లు కార్యదర్శి తో కలిసి సమావేశం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, మన చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం సౌకర్యాలను పరిశీలన చేశారు రేపటి పౌరుల ఆరోగ్యమే మన మొదటి ప్రాధాన్యతఈ సమావేశం లో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ ఈడబోయిన లింగయ్య యాదవ్. పంచాయతీ కార్యదర్శి వీరన్న. వార్డ్ మెంబర్స్ రామకృష్ణ. కేతమ్మ. రజిత. అంగన్వాడీ టీచర్ యాకాలక్ష్మి. కారోబార్ అశోక్. మురళీధర్ రెడ్డి. సోమన్న. డీలర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలు

- గీత కార్మికుడుని ప్రభుత్వం ఆదుకోవాలి



పెద్దవంగర జనవరి 17(తొలి అక్షరం): మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన గీత కార్మికుడు బండి మురళి (48) వృత్తి రీత్య తాటి చెట్టు ఎక్కుతుండగా శనివారం ఉదయం 9:30 నిముషాల ప్రాంతాన ప్రమాదవ శాత్తు కాలు జారి కింద పడటంతో అతనికీ కాలు విరగగా చేతులకు గాయాలు అయ్యాయి వెంటనే అతనిని వరంగల్‌లోని ప్రయి వేట్ హాస్పిటల్ తరలించారు.. అతను నిరుపేద గీత కార్మికుడు కుటుంబానికి పెద్దదిక్కు అతనే అని కుటుంబం దుఃఖసాగరంలో మునిగింది ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఆపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తొలి అక్షరం/నెక్కొండ జనవరి 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో 2012 -13 ఎస్ ఎస్ సి బ్యాచ్ అందరూ కలుసుకుని, కనుమ పండుగ ఆపూర్వ గురువులకు మరియు పూర్వ విద్యార్థుల కు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేసిన సరోజినీ,నాయుడు, ఎన్ శ్రీనివాస్ సార్ నసీరుద్దీన్, అనిత,ఉమాదేవి సునీల్,మాధవి, గురువులు అందరూ మాట్లాడుతూ ఆరోజు జరిగిన మధుర జ్ఞాపకాలను ఉపాధ్యాయులకు విద్యార్థులకు సంభాషణలు వేదికపై మాట్లాడుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు రాజశేఖర్ సునీల్ ఉదయ్, మయూరి,ప్రతిభ అందరూ పాల్గొనడం జరిగింది.

# టిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా...

**- చిట్యాల మున్సిపాలిటీ ఆరో వార్డు ఇన్చార్జి ఇంద్ర పాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:** చిట్యాల మున్సిపాలిటీ లో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిట్యాల ఆరవవార్డ్ ఎన్నికలఇంచార్జి లిఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు రాస వెంకటేశం, గ్రామ కార్యదర్శి రవ్వనర్సింహా తదితరులు బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం వార్డ్ లలో స్థానికనాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# ఇంద్రపాల శంకరుని గుట్ట కళ్యాణ తేదీలు ఖరారు





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:**శ్రీ శ్రీ శ్రీ ఇంద్రపాల శంకరుని గుట్ట శంకర్ స్వామి కళ్యాణం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ సమక్షంలో తేది 15/2/26న సమయం రాత్రి 11.40 గంటలకు కళ్యాణం చేయుటకునిశ్చయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి , వార్మెంబర్లు, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.వీరికి ఆలయ కమిటీ వారు సన్మానం చేశారు.

# రామన్నపేటలో సీఎం కప్ ట్రోఫీ ర్యాలీ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:**రామన్నపేట మండల కేంద్రంలో సీఎం కప్ ట్రోఫీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి రామన్నపేట ఎస్ హెచ్ ఓ డి నాగరాజు ఎంఈఓ.జ్యోతి ఎంపీ ఓ రామన్నపేట సెక్రటరీ సైదిరెడ్డిగ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉప సర్పంచ్ మోటే. రమేష్ వార్డు మెంబర్స్ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఈ పాపం ఎవరిది?

**● ఆడిట్ పేరుతో నిలువు దోపిడి ● ఒక్కో అభ్యర్థి నుంచి 500 నుంచి ఐదు వేలు వసూలు ● రామన్నపేట ఆ కార్యాలయంలో ఏం జరుగుతుంది**

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:** రామన్నపేట మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు వార్డు మెంబర్లు సర్పంచులు ఓడిన అభ్యర్థులు వార్డు మెంబర్లు సర్పంచ్లకు రా మన్నపేట మండల కేంద్రానికి చెందిన కార్యాలయం నుంచి ఆడిట్ పేరుతో ఒక్కొక్క వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ అభ్యర్థి నుంచి 500 మొదలు అయిదు వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారనేసి గెలిచిన ఓడిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ లబోదిబో అంటున్నారుపిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతుంది అనుకుంటే అది పిల్లి పొరపాటు కాదు చూసే జనం పొరపాటు మేమెందుకు డబ్బులు ఇవ్వాలి అని గెలిచిన ఓడిన అభ్యర్థులు ఆ కార్యాలయంలో గట్టిగా నిలదీస్తే బాగుంటది నేటికైనా ఉన్నత అధికారులు ఆడిట్ అధికారిని గుర్తించి వాస్తవాలు తెలుసుకొని ఇతర ప్రాంతాలకు ట్రాన్సుర్ చేయాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు నేటికైనా అధికారుల పనితీరు మారాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు

## పొదిల సమ్మక్క చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**● నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్**



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన పొదిల సమ్మక్క దశదినకర్మ కి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అద్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బంజర పెల్లి సర్పంచ్ బుక్యా రమేష్, ఉప సర్పంచ్ తమిశెట్టి సాంబయ్య,వార్డు మెంబర్లు చిన్నారి బోనగిరి శివ,సంగని మధు, రేవంత్ బత్తుల ఎల్ల స్వామి, కృష్ణ అనాసుల రాములు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తెలియజేశారు.

## బాకి కొమురమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**● నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్**



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన బాకి కొమురమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజీపీ అద్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బంజర పెల్లి సర్పంచ్ బుక్యా రమేష్, ఉప సర్పంచ్ తమిశెట్టి సాంబయ్య,వార్డు మెంబర్లు చిన్నారి బోనగిరి శివ,సంగని మధు, రేవంత్ బత్తుల ఎల్ల స్వామి, కృష్ణ అనాసుల రాములు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తెలియజేశారు.

## నైనాల హనుమాన్ ఆలయం పునరుద్ధరణ: భక్తి వెలుగులో కొత్త కిరణం

**● ఈ రోజు ఆలయానికి 200 సిమెంట్ బస్తాలు అందజేయబడి పునరుద్ధరణకు కొత్త వేగం ● ఓర్సు సమ్మయ్య సొంత ఖర్చుతో ఆలయానికి వెలుగు, స్థానికులు చురుకుగా సహకారం ● గ్రామంలో భక్తి వైభవాన్ని పునరుద్ధరించడానికి ట్రస్ట్ మరియు సహాయకుల కృషి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 17:** నెల్లికుదురు మండల కేంద్రంలోని నైనాల గ్రామంలోని పురాతన హనుమాన్ ఆలయం పునరుద్ధరణ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సాగుతోంది. ఈ రోజు ఆలయానికి 200 సిమెంట్ బస్తాలు అందించబడ్డాయి, తద్వారా కాంక్రీట్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ట్రస్ట్ అధ్యక్షుడు ఓర్సు సమ్మయ్య సొంత ఖర్చుతో ఆలయ పునరుద్ధరణకు ముందుకొచ్చి భక్తుల ఆరాధన కేంద్రాన్ని మరింత వైభవంగా మార్చుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ స్థాపకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, దండంపెల్లి వెంకట సాయిలు, మరియు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొని, పునరుద్ధరణ పనులను సమగ్రంగా పర్యవేక్షిస్తున్నారు.వివిధ గ్రామీణ సహాయకులు కూడా చురుకైన కృషి అందిస్తున్నారు. వీరిలో వాసిరెడ్డి లక్ష్మారెడ్డి, వాసిరెడ్డి యాదగిరి రెడ్డి, బత్తిని నవీన్, బత్తిని అజయ్, శివార్ల కొమురయ్య, మామిండ్లపల్లి నరసింహ చారి, అల్లం వీరయ్య, గిరిశెట్టి రమేష్, ఏర్పుల సరేష్, శివార్ల నగేష్ బాబు, ఏర్పుల బిక్షపతి, ఏర్పుల వేణు, ఆకుల యాకయ్య, ఆకుల గణేష్, నారబోయిన గుట్టయ్య, పెరుమాండ్ల జగన్ బాబు మొదలైన వారు ఆలయ పునరుద్ధరణలో సక్రియంగా పాల్గొంటున్నారు.ఈ పునరుద్ధరణ ద్వారా గ్రామంలో భక్తి వాతావరణం మళ్లీ పునరుజ్జీవం పొందుతున్నది. పూర్వీకుల ఆధ్యాత్మిక చరిత్రను కాపాడుతూ, భక్తులు మళ్లీ ఆ ఆలయంలో ప్రార్థనలు చేయడానికి కొత్త మార్గం ఏర్పడుతుంది. ఆలయ పునరుద్ధరణకు స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, భక్తి వైభవం మరింత పెరగడం విశేషం.

# అమీనాపురం ధాతృత్వం: మిత్రులు మరణించిన స్నేహితుని కుటుంబానికి 60 వేల రూపాయల ఆర్థిక సహాయం

**● 1997-98 ఎస్ఎస్సి మిత్రులు తన మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు**

**● చిన్ననాటి స్నేహితుని స్మృతిలో కుటుంబానికి సహాయం, భవిష్యత్తు పిల్లల విద్యకు హామీ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 17:** కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 పదవ తరగతి స్నేహితులు తమ మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు. మున్సిపల్ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన శెకిడి వెంకటేశ్వర్లు బతుకుదెరువు కోసం హైదరాబాదుకు వెళ్లి కంప్రెషర్ ట్రాక్టర్ తో రంధ్రాలు వేసే సమయంలో గోడకూలి మృతి చెందగా, ఆయన కుటుంబానికి శనివారం చిన్ననాటి మిత్రులు రూ.60 వేల ఫిక్స్ బాండ్ ను వెంకటేశ్వర్లు భార్య రాధికకు అందజేశారు .వారు తన మిత్రుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, పిల్లల విద్యకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం అధ్యక్షులు శాగంటి రాములు, కార్యదర్శి గడిపల్లి వెంకన్న, కోశాధికారి గొట్టం లక్ష్మణ్, ముఖ్యులు చిలువేరు సమ్మయ్య గౌడ్, గొట్టం సతీష్, కొండబోయిన కవిత, కొండబోయిన అశోక్, కొండబోయిన వేణు, జినుకల సునీత, సుక్క మేనక, కొండవీటి అశోక్, బొల్లెద్దు చందర్, కాసు యాకయ్య, నాగేల్లి దాసు, బానోత్ బాలాజీ, పులిగిల్ల కిరణ్, బండారు వీరబ్రహ్మం, అల్లి అశోక్, ఎండి అమీర్, కంచ కట్టయ్య, పబ్బతి సారంగం, కందుకూరి ఉపేంద్ర, మోడెం రాజు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసిఓ వగంగల్ వారి చేతుల మీదుగా పిఎసిఎస్- ఎఫ్ఎస్సి ఎస్,ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**● తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మోడెం సురేష్.**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పిఎసిఎస్ -ఎఫ్ ఎస్ సి ఎస్ ఉద్యోగుల 2026 యొక్క క్యాలెండర్ ఆవిష్కరణ వరంగల్ జిల్లా డిసిఓ శ్రీమతి ఎం నీరజ వారి చేతుల మీరు ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల అసోసియేషన్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు, మోడెం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాయల సురేష్, కోశాధికారి రాచమల్ల రమణాచారి కార్యదర్శి, ప్రదీప్ కార్యదర్శి, దామోదర్, మురళి, సదశివుడు, క్రాంతి, రమేష్, మురళి, ముఖ్య అతిథిగా ఈగ వెంకటేశ్వర్లు రవికిరణ్, రాజు, సోమశేఖర్, మేఘన, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేసినందుకుగాను ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# సంక్రాంతి సందర్భంగా ఘనంగా క్రీడల నిర్వహణ

**● బహుమతులను అందజేసిన సర్పంచ్ కందిమళ్ళ గోపాల్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:** సంక్రాంతి సందర్భంగా రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో వాలీబాల్ అదే విధంగా క్రికెట్ క్రీడలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో వాలీబాల్ ప్రథమ బహుమతి విజేతలుగా నిలిచినటువంటి 7 హిల్స్ జట్టు సభ్యులకు 5000/- రూపాయలు నగదు బహుమతి షీల్డ్ అదేవిధంగా ద్వితీయ బహుమతి పొందిన ద్వితీయ శ్రీ చత్రపతి శివాజీ యూత్ వారికి 2500/- షీల్డ్, క్రికెట్ పోటీలో మొదటి బహుమతి పొందిన గల్లి బాయ్స్ యూత్ వారికి 10000/- నగదు బహుమతి తోపాటు షీల్డ్ ద్వితీయ బహుమతి పొందిన శ్రీ చత్రపతి శివాజీ యూత్ వారికి 5000/- నగదు బహుమతి షీల్డ్ లను అందజేసిన గ్రామ సర్పంచ్ కందిమళ్ళ గోపాల్ రెడ్డి ఇటీవల మన గ్రామ విద్యార్థి హాకీ విభాగంలో జాతీయస్థాయిలో సెలెక్ట్ అయిన నోముల సుదర్శన్ కుమారుడు నోముల సాయి కుమార్ కి ప్రోత్సాహకంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారు మాట్లాడుతూ భవిష్యత్తులో నీవు మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని అదేవిధంగా నా వంతు సహాయ సహకారాలు నీకు ఎల్లవేళలా ఉంటాయని మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి యువతకు ఎల్ల వేళలా నావంతు సహాయం ఉంటుందని భరోసానిచ్చిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నెముల ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ మాజీ సర్పంచ్ గంగుల వెంకటరెడ్డిమాజీ సర్పంచ్ ఆవుల పద్మ నరసింహ మాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివకుమార్ మాజీ ఉపసర్పంచ్ చల్ల అనిత సత్య ప్రకాష్ వడ్డెర సంగం రాష్ట్ర నాయకులు ఆలకుంట్ల రాజు వార్డు మెంబర్లు నోముల ఉమా దేవి నరసింహ ముత్యాల కిషన్ శానగొండ.మల్లికార్జున్ శానగొండ. శ్రావణ్ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పరామర్శ



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 17:** డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా,,రాంచందర్ నాయక్ గారుపెద్దముప్పారం గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు కొడుపుగంటి అంజయ్య గారి అమ్మ గారిని ఆరోగ్యం బాగా లేనందున పరామర్శించడం జరిగింది అలాగే మండల యూత్ ఉపాధ్య క్షులు వల్లపు మహేష్ గారిని పరామర్శించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి ,మండల నాయకులు నవీన్ రెడ్డి,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు హరికృష్ణ, వార్డు సభ్యులు దొనాల రవి,వల్లపు అనిత,బీసు వెంకటమ్మ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ



**నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానం**

**ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోరా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీపం మల్లేష్ ముదిరాజ్**



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 17:** షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు, మహిళా సోదరీమణుల సన్మాన కార్యక్రమం మరియు 2026 ముదిరాజ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని షాద్‌నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏబీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోరా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీపం మల్లేష్ ముదిరాజ్ హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బోరా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ముదిరాజుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ ఎల్లప్పుడూ వారధిగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఆరు మండలాల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, నాయకులు, మహిళా సోదరీమణులను పేరుపేరునా పిలిచి అభినందించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దీపం మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్యాలెండర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించినందుకు షాద్‌నగర్ తాలూకా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. పార్టీలకతీతంగా ముదిరాజులంతా ఏకమై ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు సమాజంలో నాయకత్వాన్ని బలోపేతం చేయడమే కాకుండా, ఐక్యతకు బలమైన పునాది వేస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య ముదిరాజ్, నల్ల మౌని బిక్షపతి ముదిరాజ్, గౌరవ సభ్యులు కానుగు అనంతయ్య ముదిరాజ్, యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్, కోశాధికారి కొండే యాదయ్య ముదిరాజ్‌తో పాటు ఆరు మండలాల అధ్యక్షులు కేశంపేట్ నుంచి శానముని శ్రీశైలం ముదిరాజ్, ఫరక్‌నగర్ నుంచి కుడుముల బాలరాజ్ ముదిరాజ్, నందిగామ నుంచి మెకం రాజు ముదిరాజ్, చౌదరిగూడెం నుంచి గుర్రంపల్లి మల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే తాలూకా మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ ముదిరాజ్, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షులు శివకుమార్ ముదిరాజ్, గౌరవ సలహాదారులు ఐ న్యూస్ శ్రీశైలం ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ గ్రామాల ముదిరాజ్ నాయకులు, యువత, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంజరపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు, రంగవల్లుల పోటీలు

**- బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్**







**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లిగ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, సంక్రాంతి కనుమ పండుగ సంబరాలు మిన్నంటాయి. గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రమేష్ వారి ఆధ్వర్యంలో రంగవల్లిక పోటీలు, మరియు మహిళల విభాగంలో కబడ్డీ, చెంచ గోలి, చిన్నారుల విభాగంలో మ్యూజికల్ చైర్, పోటీలను నిర్వహించడం జరిగింది. తదుపరి పోటీలో గెలిచిన విజేతలకు బహుమ తులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు భక్కి ఆశోక్, సి,హెచ్ సూరయ్య సార్ మరియు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ హాజరై విజేతలు గా గెలిచిన వారందరికీ బహుమతులను అందజేసినారు. బంజరు పల్లె ఉపసర్పంచ్ ఎర్ర సుజాత , పార్టీ సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు తీర్నాల్ మరియు వార్డ్ మెంబర్లు మౌనిక, మహేశ్వరి, ఉప్ప స్వామి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పార్టీ అవకాశం ఇస్తే 27వ వార్డు కౌన్సిలర్‌గా బరిలోకి సిద్ధం

**• కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మంగ అశోక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 17:** రానున్న షాద్‌నగర్ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మంగ అశోక్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున తనకు అవకాశం కల్పిస్తే, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ (శంకరన్న) నాయకత్వంలో బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే ప్రజాసేవకు పూర్తిగా అంకితమవుతానని తెలిపారు. ప్రజల నమ్మకమే తనకు బలం, బలగమని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేస్తూ, సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నానని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానని చెప్పారు. షాద్‌నగర్ పట్టణంలో మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యపై పోరాటం చేయడం, మహిళల సంక్షేమం, పేదల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని మంగ అశోక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో పట్టణ అభివృద్ధికి మరిన్ని అవకాశాలు ఉన్నాయని, ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా అంకితభావంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇస్తే, ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించి, షాద్‌నగర్ పట్టణ అభివృద్ధికి అంకితంగా పనిచేస్తానని మంగ అశోక్ ధీమా వ్యక్తం చేశారు.


# గిరాయగుట్ట సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్‌కు ఏఎస్పీ సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 17:** ఫరూఖ్‌నగర్ మండలం గిరాయగుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ కు వికారాబాద్ జిల్లా ఏఎస్పీ రాములు నాయక్ ఘనంగా సన్మానం చేశారు. ఏఎస్పీ రాములు నాయక్ తన స్వగ్రామమైన కంసాన్‌పల్లి పరిధిలోని గిరాయగుట్ట తండాలో నిర్వహిస్తున్న ప్రతాపగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాములు నాయక్ మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి సహకరించాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సర్పంచ్‌కు సూచనలు చేశారు. గిరాయగుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, వెంకట్‌రెడ్డి పల్లి సర్పంచ్ రమేష్, తాండూర్ ఎస్సై వినోద్ రాథోడ్, కొందూర్ ఎస్సై రవీందర్ నాయక్, సీనియర్ నాయకులు మంగు లాల్, అంబర్ సింగ్, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సమావేశ కార్యక్రమం

**• పాల్గొన్న కంచర్ల భూపాల్ రెడ్డి మాజీ శాసనసభ్యులు నల్గొండ**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కేటీఆర్, హరీష్ రావు, గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాం

**• షాద్‌నగర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ స్పష్టం**



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 17:** రాబోయే షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ సంపూర్ణంగా మద్దతు సహకారం ఉంటుందని, షాద్‌నగర్ నియోజకవర్గం బీజేపీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ స్పష్టం చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇది బీజేపీ పాలనలో సాధ్యమైన చారిత్రక విజయం అని తెలిపారు. అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా సుపరిపాలన అందిస్తున్నది మోదీ ప్రభుత్వమేనని, ఆయన పాలనలో దేశం ఆర్థికంగా, సామాజికంగా బలపడిందని అన్నారు. పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, గృహనిర్మాణం వంటి రంగాల్లో స్పష్టమైన మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని హరి భూషణ్ పటేల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తన సత్తాను చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 28 వార్డులకుగాను పార్టీ అభ్యర్థులను క్షేత్రస్థాయి నేతలతో , కార్యకర్తలతో విస్తృతంగా చర్చించి ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉండే, అభివృద్ధి దృక్పథం కలిగిన అభ్యర్థులనే బరిలోకి దింపుతామని చెప్పారు. త్వరలోనే పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతాయని, ప్రతి వార్డులో ప్రజల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలను బీజేపీకి కీలక మలుపుగా మార్చేందుకు నాయకత్వం, కార్యకర్తలు, ప్రజలు కలిసి పనిచేయాలని హరి భూషణ్ పటేల్ పిలుపునిచ్చారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం....

**• కొందుర్గులో వాలీబాల్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ • పాల్గొన్న షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 17:** క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్ అన్నారు. శని వారం వాలిబాల్ టోర్న మెంట్ ను షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ తో కలిసి పోటీలను వారు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధింవచ్చని పేర్కొన్నారుషాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా క్రీడల్లో రాణించాలని,క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయనిపేర్కొన్నారు,ఆటల్లో గెలుపోటలములు పట్టుంచుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అదేవిధంగా యువతకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని కేకే కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పొదిల సమ్మక్క చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్

**- బంజర్ పల్లి సర్పంచ్ భూక్య రమేష్**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన పొదిల సమ్మక్క దశ దినకర్మ కి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, బంజర పల్లి సర్పంచ్ భూక్య రమేష్, వాగ్య నాయక్ తండ సర్పంచ్ బాజుమిట్టు, బంజరుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు, వాగ్య నాయక్ తండా, ఉప సర్పంచ్ భీమన్న, బంజరపల్లి సీనియర్ నాయకులు భూక్య తిరునాళ్ ,యార రమేష్ భూక్య రాజకుమార్, బూడ నాగరాజు భూక్య శంకర్ లాల్ , తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తెలియజేశారు.

# వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బల్లూరి నరేష్ రెడ్డి గారి మాతృమూర్తి మరణం




**తొలి అక్షరం/వలిగొండ, జనవరి, 17:** తెలుసుకొని వారి పార్థివ దేవానికి నివాళులర్పించిన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్,గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్,వార్డు సభ్యులు గంట భాస్కర్,పబ్బు శిరీష బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జడిగే గోపాల్,మచ్చ నవీన్,బీమనబోయిన మచ్చేందర్,సింగం మహేష్,గుండెపురి ఉపేందర్,పబ్బు మహేష్,షేక్ అజిత్,జక్కుల అమరేందర్ పాల్గొన్నారు

# ఆర్భాటం కాదు.. ఆత్మశోధన ముఖ్యం

- మత్తులో చిక్కుతున్న మనిషి..మాయలో పడుతున్న భక్తి
- నియమమే సంప్రదాయం..నిగ్రహమే జీవన మార్గం
- ఆధ్యాత్మికవేత్త పింగళి వెంకటేశ్వర్ రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),జనవరి17:** పండుగలు, ఆచారాలు కేవలం ఆర్భాటాల కోసం కాదని అవి మన సంస్కృతికి మూలస్తంభాలని ఆధ్యాత్మికవేత్త,సంఘసంస్కర్త పింగళి వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు.నేటి సమాజంలో భక్తి ప్రదర్శనగా మారుతోందని,మత్తు పదార్థాల వినియోగం పెరిగి విలువలు పతనమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లు,సంప్రదాయాల పరిరక్షణపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.**మత్తులో మరుగునపడుతున్న విలువల వారసత్వం:** ఒకప్పుడు మన పూర్వీకులు క్రమశిక్షణతో కూడిన జీవనం గడిపేవారని వెంకటేశ్వర రావు గుర్తు చేశారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు కూడా ప్రకృతిసిద్ధమైన ఔషధాలను,జిందా తిలిస్మత్ వంటి వాటిని నియమబద్ధంగా వాడేవారని కానీ నేడు ఆ స్థానాన్ని మద్యం ఆక్రమించడం విచారకరమని అన్నారు.**ఆర్థిక విధ్వంసం:** కష్టార్జితం మద్యం పాలు కావడంతో ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయి.**కుటుంబ కలహాలు:** మద్యం మత్తులో జరిగే గొడవలు చిన్నారుల భవిష్యత్తును,మానసిక ప్రశాంతతను బలి తీసుకుంటున్నాయని ఆయన హెచ్చరించారు.**భక్తి అంటే అంతరంగ శుద్ధి:** భక్తి అనేది ఆత్మపరిశీలనకు వేదిక కావాలి తప్ప సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకునే సాధనం కాకూడదని ఆయన హితవు పలికారు.ధనవంతులకే దేవుడు త్వరగా కనిపిస్తాడన్న భ్రమను కొందరు కావాలనే ప్రచారం చేస్తున్నారని, భగవంతుడికి కావాల్సింది హృదయ శుద్ధతే తప్ప హుండీలో వేసే సొమ్ము కాదని స్పష్టం చేశారు.**ఆలయాల్లోనూ అహం ప్రదర్శన:** ముకుంద వర సన్నిధి వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలలో నిశ్శబ్దంగా ప్రార్థించాల్సిన భక్తులు, నేడు కెమెరా లెన్స్‌ల వైపు చూస్తూ ప్రకటనలు చేయడం ఆధ్యాత్మిక పతనానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. ఆలయం అంటే అహంకారాన్ని విడిచిపెట్టే చోటని, అక్కడ కూడా అహం ప్రదర్శితమవ్వడం బాధాకరమని అన్నారు.**మన బాధ్యత ఇదే:** నిజమైన భక్తి ప్రదర్శనలో లేదు అవగాహనలో ఉందని పింగళి వెంకటేశ్వర్ రావు తెలిపారు.మన సంస్కృతి, విలువలు కలకాలం నిలవాలంటే ఆర్భాటం నుంచి ఆత్మపరిశీలన వైపు,ప్రదర్శన నుంచి సాధన వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.



## ఆర్థిక సహాయం అందించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:** చీమల గడ్డ అంబేద్కర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన రింగు రామనర్సమ్మ వారి స్వగృహం లో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి దహన సంస్కారాలకు ఐదువేల రూపాయలు 5000/ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

## హాస్టల్‌కు మోక్షం ఎప్పుడు..?



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 17:** రామన్నపేట బాలికల హాస్టల్ రిపేరు చేపించాలి ప్రైవేట్ కాంప్లెక్స్ లలో హాస్టల్ నిర్మించడం జరిగింది గవర్నమెంట్ పట్టించుకోని దీనిపైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు నకరే కంటి నరేష్ కోరుతున్నారు

# ఉపాధిని నిర్వీర్యం చేస్తే ఊరుకోం

- వీబి జి రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి డిమాండ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి17:** కేంద్రంలోని భాజపా ప్రభుత్వం గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీల అధికారాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మండిపడ్డారు.శనివారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజీఎ)స్థానంలో కేంద్రం ప్రతిపాదించిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవీక మిషన్ల (వీబి జి రామ్ జీ) చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. **పేదల పొట్ట కొట్టే కుట్ర:** యూపీఏ హయాంలో గ్రామీణ పేదల కోసం తెచ్చిన ఉపాధి హామీ చట్టం నేడు లక్షలాది కుటుంబాలకు




వెన్నుముకగా నిలిచిందని నరసింహారెడ్డి పేర్కొన్నారు. అయితే, కొత్తగా తెచ్చిన చట్టం ద్వారా ఆ హక్కులను కేంద్రం దూరం చేస్తోందని ధ్వజమెత్తారు.గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన పాలనా అధికారాలను లాక్కొని, గ్రామీణ వ్యవస్థను అస్తవ్యస్తం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. ఈ విధాన మార్పులను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. **20 నుంచి క్షేత్రస్థాయిలో ప్రచారం:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు




జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చల్లా వెల్లడించారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి ఈ కొత్త చట్టం వల్ల కలిగే నష్టాలను వివరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనితా రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, సర్పంచ్ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలోని, లోతుకుంట బ్రిడ్జి దగ్గర ప్రమాదం




**తొలి అక్షరం/వలిగొండ, జనవరి, 17:** ఈరోజు సాయంత్రం లోతుకుంట బ్రిడ్జి దగ్గర, ఘోరమైన కారు ప్రమాదం జరిగింది, కారులో ఉన్న వారికి తీవ్ర గాయాలయ్యాయి, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది

# ప్రజాస్వామ్యం పరీక్షలో ఉన్న వేళ

- బాధ్యతాయుత పాలన, నైతిక మీడియా అవసరం


**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి17:** భారత ప్రజాస్వామ్యం ఈరోజు ఒక కీలక మలుపు వద్ద నిలబడి ఉంది. వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాలు, ఆర్థిక ఒత్తిళ్లు, సామాజిక మార్పులు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల మధ్య ప్రజల విశ్వాసమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత పాలన వ్యవస్థలపై, మీడియాపై సమానంగా ఉంది.పాలన అనేది అధికారాన్ని వినియోగించడమే కాదు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని,వాటికి సమర్థవంతమైన పరిష్కారాలు అందించడమే అసలు లక్ష్యం.ఉపాధి అవకాశాలు,రైతు సంక్షేమం,ఆరోగ్యం,విద్య వంటి ప్రాథమిక అంశాల్లో ఫలితాలు కనిపించినప్పుడే పాలనకు అర్థం ఉంటుంది.విధాన ప్రకటనలకే పరిమితం కాకుండా, అమలులో పారదర్శకత, సమానత్వం ఉండాలి.ఇప్పటి పౌరులు మరింత అవగాహనతో ఉన్నారు. ప్రశ్నించే స్వభావం పెరిగింది. అందుకే పాలకులు స్పందనాత్మకంగా కాకుండా ముందుచూపుతో కూడిన ప్రజాకేంద్ర పాలన వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, సంస్థాగత నైతికతను కాపాడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది.ఈ నేపథ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. మీడియా అనేది కేవలం వార్తలు చెప్పే వేదిక మాత్రమే కాదు ప్రజల ఆలోచనలను మలిచే శక్తివంతమైన సాధనం.అయితే, సంచలనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, ధృవీకరణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం వంటి ధోరణులు జర్నలిజం విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి.మీడియా ప్రభుత్వానికి భజన చేసే వేదికగా కాకుండా, ప్రజల గొంతుగా మారాలి. అదే సమయంలో బాధ్యతాయుతంగా, సమతూకంతో వ్యవహరించాలి. సత్యాన్వేషణే జర్నలిజం మూలసూత్రం. రాజకీయ లేదా వాణిజ్య ఒత్తిళ్లకు లొంగకుండా నిజాన్ని ప్రశ్నించే ధైర్యమే మీడియాకు ప్రాణం.భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. యువతకు విమర్శాత్మక ఆలోచన, పౌర అవగాహన లేకపోతే జనాభా ప్రయోజనం నిరాశగా మారే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య ప్రక్రియల్లో యువత భాగస్వామ్యం పెరిగినప్పుడే దేశం ముందుకు సాగుతుంది.బాధ్యతాయుత పాలన, నైతిక మీడియా, అవగాహన కలిగిన పౌరులు ఈ మూడు నిలువ స్తంభాలపై నిలబడినప్పుడే భారత ప్రజాస్వామ్యం దీర్ఘకాలికంగా వికసిస్తుంది.



-డా.జితేందర్ రావు తనుగుల (సీనియర్ జర్నలిస్టు)
తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు

# ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం - పతంగులు, చైనా మాంజా వల్ల ప్రమాదం పొంచి ఉంది జాగ్రత్తగా రండి!"

- ఎస్ఐ సత్యానందం మాటలు అద్భుతంగా, ప్రతి వాహనదారుడికి జాగ్రత్త పాఠం
- పండగ తర్వాత పతంగులు, చైనా మాంజా రోడ్లపై వేలాడుతూ ప్రమాదాలు పెంచుతున్నాయి
- ఇంటి దగ్గర భార్య, పిల్లలు, అమ్మానాన్న ఎదురుచూస్తున్నారు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 17:** బాచుపల్లి–నిజాంపేట్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం వాహనదారులకు స్పెషల్ హెచ్చరిక చేశారు. పండగ ముగిసిన తర్వాత పతంగులు ఎగిరి, చైనా మాంజా రోడ్లపై వేలాడుతూ గాలిలో అటు ఇటు కదిలిపోతుంది. చాలా మంది వాహనదారులు గమనించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువవుతాయని ఆయన అన్నారు.ఎస్ఐ సత్యానందం మాట్లాడుతూ, "నీ ఇంటి దగ్గర భార్య, పిల్లలు, అమ్మానాన్న ఎదురుచూస్తూ ఉంటారు. రోడ్లపై వేగాన్ని తగ్గించాలి, జాగ్రత్తగా రండి. ఈ మాటలు ప్రతి వాహనదారుడికి అత్యంత ముఖ్యమైన, అద్భుతమైన పాఠం" అని సూచించారు.పండగ ఉత్సాహంలో పతంగులు, చైనా మాంజా వేలాడుతున్న ఈ సమయంలో, రోడ్ల భద్రత పాటించడం అత్యంత అవసరం అని ఆయన ప్రతీ వాహనదారుడికి గుర్తుచేశారు.

# వలిగొండ వార్డ్ మెంబర్ బల్గూరి నరేష్ రెడ్డి మాతృమూర్తికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం :వలిగొండ, జనవరి, 17:** ఈరోజు వలిగొండ మండల కేంద్రంలో, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి తల్లి. మరణ వార్త తెలుసుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మొగుల శ్రీనివాస్, పలసం రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ పీఠం ఈసారైనా ముదిరాజ్ సామాజిక వర్గానికి దక్కేనా..?

**మున్సిపల్ చైర్మన్ పీఠం ఆశిస్తూ ఆశగా ఎదురు చూస్తున్న ముదిరాజ్ నాయకులు**

**నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న ముదిరాజ్ సోదరులు**

**ప్రతి వార్డులో గెలుపోటములను ప్రభావితం చేసే సంఖ్యలో ఈ వర్గం వారున్నారు**

**28 వార్డుల్లో దాదాపు పదివేల పైచిలుకు ఓటు బ్యాంకు కలిగిన ఉన్న ముదిరాజులు**

**మున్సిపల్ చైర్మన్ గా అవకాశం ఇవ్వకుంటే ఈ వర్గం ఓటు బ్యాంకు ఎటు?**

**ఇప్పటివరకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు మిషన్లుగానే ముదిరాజ్ సామాజిక వర్గాన్ని చూస్తున్నారా**

**ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటినుంచి ఒక లెక్క అంటున్న ముదిరాజ్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 17:** మున్సిపల్ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి ఇవాళ రేపు నోటిఫికేషన్ విడుదలయ్యే సమయం ఆసన్నమైంది ఆశావాహుల్లో ఆందోళన మొదలైంది షాద్నగర్ చైర్మన్ పీఠం బీసీన లేకపోతే జనరల్ అనే లెక్క ఇంకా ఇప్పటివరకు తేలలేదు కానీ మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన మేము బరిలో ఉన్నామని చాలామంది ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్ ల మాట అంటుంచితే దాదాపు 53 వేల పైచిలుకు ఓటర్లు ఉన్న షాద్నగర్ మున్సిపాలిటీలో ఫరూక్నగర్ షాద్నగర్ రెండు పట్టణాలలో కలిపి దాదాపు పదివేల పైచిలుకు ఓట్లు కలిగిన బలమైన సామాజిక వర్గం ముదిరాజ్ సామాజిక వర్గం జానంపేట అంటేనే ముదిరాజులు అనేవారు ఒకప్పుడు ఆ ఓటు బ్యాంకు ఇప్పటికి చెక్కుచెదరకుండా అలాగే ఉంది. షాద్నగర్ మున్సిపాలిటీలో దాదాపు 28 వార్డులకు గాను ప్రతి వార్డులో గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ముదిరాజ్ ఓటర్లు ఉన్నారంటే నమ్ముతారా కానీ ఇది నిజం అలాంటి బలమైన ఓటు బ్యాంకు కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గం ఇప్పటివరకు చెప్పుకోదగ్గ ఒక్క పదవి కూడా ఆ వర్గానికి రాలేదని నిరుత్సాహ ఆ సామాజిక వర్గంలో ఉంది ఈసారైనా షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ పదవి ముదిరాజులకు దక్కుతుందా లేదా అని చాలామంది ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ సామాజిక వర్గం ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ పదవి మేము అర్హులమే అంటూ కొంతమంది నాయకులు బయటకు చెప్పకపోయినా మా సామాజిక వర్గం నాయకుడికి చైర్మన్ పదవి ఇస్తే బాగుంటుందన్న ఆశా చాలా మందిలో ఉంది ముఖ్యంగా ఈ నాయకులు ఎవరు అనేది ఒకసారి పరిశీలిస్తే **కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంకళ్ళ చెన్నయ్య ముదిరాజ్** కొంకళ్ళ చెన్నయ్య ముదిరాజ్ ఒక మాస్ లీడర్ గా పటేల్ రోడ్డు చిన్నయ్యగా (చెన్నయ్య అలియాస్ ఖజ్జూ) పిలిస్తే పలికే నాయకుడిగా ప్రజలకు సేవ చేస్తారనె మంచి పేరు సంపాదించుకున్నారు. వివాదాలకు దూరంగా అందరితో సోదర భావంతో అందరినీ కలుపుకొని వెళ్తారని వివాదరహితుడిగా పేరుంది గతంలో ఈయన ఫరూక్ నగర్ ఎంపీటీసీ ఎన్నికల్లో అదే ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన అందే బాబయ్య ముదిరాజ్ పై ఘనవిజయం సాధించారు. గతంలో ఈయన మండల ఉపాధ్యక్షుడు గాను షాద్ నగర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గాను మున్సిపల్ కౌన్సిలర్ గాను కొనసాగారు. గత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి జిటి శ్రీనివాస్ చేతిలో పరాజయం చెందాడు. ఈయనను మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం కు సొంత తమ్ముడివని అందరూ అంటుంటారు అంత బలమైన బంధం వారిద్దరిది. విశ్వం కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీకి మారిన కొంకళ్ళ చెన్నయ్య మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. కొంకళ్ళ చెన్నయ్య కూడా బలమైన ఓటు బ్యాంకు కలిగిన నాయకుడే కాబట్టి సమీకరణాలు అనుకూలిస్తే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవికి ఈయన కూడా అర్హుడేనని పార్టీలో కొందరు చెవులు కొరుక్కుంటున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవికి గట్టి పోటీ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఈయన కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలక నాయకుడుగా వ్యవహరిస్తూనే కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.**బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కానుగు అనంతయ్య ముదిరాజ్** కానుగు అనంతయ్య ముదిరాజ్ ఈయన కూడా ఒక మాస్ లీడర్ అని చెప్పవచ్చు దాదాపు 20 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి గతంలో ఫరూక్నగర్ ఎంపీటీసీగా 2006లో తెలుగుదేశం పార్టీ నుండి అప్పటి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆశీస్సులతో గెలుపొందారు. 2006లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఆ పార్టీపై గెలుపొంది సత్తా చాటుకున్నారు. ఆ తర్వాత 2019 మున్సిపల్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆశీర్వాదంతో జానంపేట గ్రామంలో 13వ వార్డు నుండి టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి కౌన్సిలర్ గా గెలిచారు. ఈయన దాదాపు జానంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా 25 సంవత్సరాలుగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు. ఈయన ఆధ్వర్యంలో జానంపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మాణంతోపాటు రెండు ముదిరాజ్ భవనాలు కూడా నిర్మించడం జరిగింది. జానంపేట గ్రామంతో పాటు షాద్నగర్ పట్టణంలో కూడా మంచిపట్టున నాయకుడు అని పేరు ఉంది. ఒకవేళ టిఆర్ఎస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుపొందితే ఈయన కూడా చైర్మన్ పదవికి అర్హుడే అని చెప్పవచ్చు.**టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బచ్చలి నరసింహ ముదిరాజ్** ఈయన జానంపేట వాస్తవ్యుడు మంచి విద్యావేత్త ఎల్.ఎల్.బి పూర్తి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఇతను జానంపేట 14వ వార్డు నుండి 2014లో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన సతీమణి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు.మళ్ళీ 2019లో అదే బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి మళ్లీ కౌన్సిలర్ గా బచ్చలి నరసింహానే గెలుపొందడం విశేషం యువతలో మంచి పట్టున నాయకుడిగా ఈయనకు పేరుంది. అందర్నీ కలుపుకొని పోయే మనస్తత్వం ఈయన సొంతం దాదాపు 15 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ఇతను చైర్మన్ పదవికి తగిన వ్యక్తి అని ఆ సామాజిక వర్గం భావన **టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెట్ల నరసింహ ముదిరాజ్** చెట్ల నరసింహ ముదిరాజ్ గతంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బక్క నరసింహులు కు ముఖ్య అనుచరుడిగా పేరుంది.2014 తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో కూడా ఈయన తెలుగుదేశం పార్టీ తరపున జానంపేట లోని 14వ వార్డులో పోటీ చేసే ఓటమి పాలయ్యారు. ఆ ఓటమితో నిరాశ చెందిన ఇతను 2019 మున్సిపల్ ఎన్నికల్లో రెండవ వార్డులో ఆయన సతీమణి చెట్ల పావని నర్సింలు ను బరిలో నిలిపి మళ్లీ టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించారు. అప్పటినుండి ఈయన బిఆర్ఎస్ పార్టీలో సౌమ్యుడిగా పేరుంది. పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఒకవేళ చైర్మన్ పదవి టిఆర్ఎస్ పార్టీకే దక్కితే ఈయన కూడా ఆ రేస్ లో ఉన్నట్లు తెలుస్తుంది. **కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందే మోహన్ ముదిరాజ్** అందే మోహన్ ముదిరాజ్ యువతలో మంచి క్రేజ్ ఉన్న నాయకుడు దాదాపు ఈయన కూడా 15 సంవత్సరాల రాజకీయ అనుభవంతో సీనియర్లకు నేనేమీ తక్కువ కాదంటూ అందరికీ సవాలు విసురుతున్నారు. దాదాపు అందే మోహన్ కుటుంబం 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తుందని చెప్పాలి. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాం నుండి ఇప్పటి రాహుల్ గాంధీ వరకు వీరి కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతుండడం విశేషం అందే మోహన్ తాత అందే బాలరాజ్ ప్రధాని ఇందిరాగాంధీకి వీరవిధయుడు అదేవిధంగా అందే మోహన్ తండ్రి రాజీవ్ గాంధీకి వీరాభిమాని ఇప్పుడు అందే మోహన్ కూడా కాంగ్రెస్ ఆశయాల కోసం రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడుస్తున్నాడని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఏ ప్రోగ్రాం నిర్వహించిన లక్షల్లో ఖర్చు చేసేవాడని పార్టీ అధికారం లోకి రావడానికి తను శాయశక్తుల కృషి చేశాడని ముఖ్యంగా యువతను పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అండగా నిలబడిన నాయకుడని చాలామంది కాంగ్రెస్ నాయకులు అంటారు. అయితే గతంలో జానంపేట గ్రామంలోని 14వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున రెండుసార్లు కౌన్సిలర్ గా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కానీ పట్టు వదలని విక్రమార్కుడిలా మళ్లీ ఈసారి కూడా అదే వార్డ్ నుండి పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈయన ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాల్లో లక్షలు ఖర్చు చేసి ఆ లంబోదరుడి ఆశీర్వాదంతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అందుకే ఇలాంటి యువ నాయకున్ని ప్రోత్సహించి మున్సిపల్ చైర్మన్ పదవికి అర్హుడిగా ప్రకటిస్తే రెట్టించిన ఉత్సాహంతో దూసుకుపోగలరని ఆ సామాజిక వర్గం యొక్క భావన**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చెట్ల వెంకటేష్ ముదిరాజ్** చెట్ల వెంకటేష్ ముదిరాజ్ గత 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న నాయకుడు ప్రస్తుతం హిందూ వాహిని రాష్ట్ర నాయకులుగా కొనసాగుతూనే భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలో హిందుత్వాన్ని భుజానికి ఎత్తుకొని నియోజకవర్గంలోని యువతను ఏకం చేస్తూ ఎక్కడ ఏ ప్రోగ్రాం జరిగిన పెద్ద ఎత్తున యువతతో హాజరవుతారు. షాద్నగర్ పట్టణంలో శ్రీరామ శోభాయాత్ర అంత ఘనంగా జరగడానికి ముఖ్యుల్లో చెట్ల వెంకటేష్ కూడా ఒకరు దాదాపు రెండుసార్లు కౌన్సిలర్ గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఒకవేళ భారతీయ జనతా పార్టీ అధిక కౌన్సిలర్ సీట్లను గెలుచుకుంటే ఆ పార్టీ తరఫున షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఈయనకు అవకాశం కల్పించాలని ముదిరాజ్ ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ధర్నా..




**• జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ**

**• పంచాయతీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.. కార్మికుల పొట్ట కొట్టొద్దు.. తక్షణమే వీధుల్లోకి తీసుకోండి..? • న్యాయం జరిగే వరకు పోరాటం ఆపం...!**

**తొలి అక్షరం/మాడులపల్లి/జనవరి: 17:** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మిక సిబ్బందిని తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాడుగులపల్లి మండలంలోని 28 గ్రామపంచాయతీలలో సుమారు 90 మంది వరకు వర్కర్లుగా పనిచేస్తున్నారు. వీరు గత ముప్పై,నలభై సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలలో వివిధ విధులు నిర్వహిస్తున్నారు. వీరికి పాలకులు మారుతూ ఉంటారు, కానీ వీరికి వేతనం విషయంలో చాలా తక్కువగా ఇస్తున్న పరిస్థితి. అయినా అరాకుర వేతనాలతో పని చేస్తున్నటువంటి సిబ్బందిపై నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు కొన్ని గ్రామాలలో ముఖ్యంగా గజలాపురం, కల్వలపాలెం, పాములపాడు గ్రామాలలో సిబ్బందిని తొలగించటమే ధ్యేయంగా పని కట్టుకున్నారు. నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి కావలసిన పనులు చేయాలి తప్ప గ్రామపంచాయతీకి పనిచేసే కార్మికులపై వీరి ప్రతాపం చూపటం సరైనది కాదు అని అన్నారు. కార్మికులపై రాజకీయ కక్ష



సాధింపులు చేస్తే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు. అదేవిధంగా కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలి అని అన్నారు. గ్రామపంచాయతీలో కార్మిక సిబ్బందిలకు ప్రమాద బీమా సౌకర్యం రెండు జతల యూనిఫాం ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తున్న ప్రతి కార్మికునికి లైసెన్స్ ఇప్పించాలని కొనియాడారు. అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనకు మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో ఎంపీ ఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కంభంపాటి పరుశరాములు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండేటి నరసయ్య, ఇరుగు యాదమ్మ, ధర్నాకి మద్దతుగా వచ్చినటువంటి మాల మహానాడు మండల అధ్యక్షులు జక్క నాగరాజు, మాల మహిళా సంఘం జిల్లా నాయకురాలు జక్క ఇందిరా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోకల రాజు, జగన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకర్, బిఆర్ఎస్ నాయకులు జగన్, కృష్ణయ్య, నరసింహ, శేఖర్, కార్మికులు రాజశేఖర్ రెడ్డి, వెంకన్న వెంకటయ్య, సునీత, శీను, గణేష్, వెంకట్, రాములు, అర్జున్, నాగరాజు, సంపత్, తదితరులు పాల్గొన్నారు

## 18వ వార్డు కౌన్సిలర్‌కి పోటీ చేస్తా...!

**• మేకల వెంకటేష్ బీసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 17:** ప్రజల ఆశీర్వాదము ఉంటే ఉద్యమకారుడి సత్తా ఏంటో చూపిస్తా ప్రజలంతా నా వైపు ఉన్నారు సమాజ సేవలో బీసీ నాయకుడిగా నిత్యం ప్రజల గుండెల్లో వారి ఆశీర్వాదం పొందిన బీసీ బిడ్డ అయిన నేను అహర్నిశలు ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల గుండెల్లో మరియు వారి నాలుకగా నిత్యం వారి ఆశీర్వాదం పొందిన నాకు మరియు బీసీ బిడ్డ అయిన శంకరన్న కోసం ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశాను ఎంక్వయిరీ చేస్తే ప్రజల గుండెల్లో నేనున్నానని చెబుతారు. ఈ సారి మున్సిపల్ ఎలక్షన్స్ లో 18 వ వార్డు కౌన్సెలర్ గా నిలబడి నా సత్తా చూపిస్తా **ఎమ్మెల్యే శంకరన్న ఆశీర్వదిస్తే కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తా** ఒక ప్రజాసేవకుడిగా నన్ను కౌన్సిలర్ గా గెలిపిస్తారని నమ్మకం నాకున్నది ఆ నమ్మకానికి తగ్గట్టుగా కాలనీ అభివృద్ధికి 24 గంటలు ప్రజాసేవలో ముందు ఉంటానని కావున నిత్యం ప్రజల మధ్యలో ఉండే నేను కొన్ని రాజకీయ కుట్రల వల్ల వెనుకబడ్డ నేను ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణలో నేను కీలకపాత్ర పోషించాను షాద్నగర్ నుంచి ఒక ప్రజాసేవకుడిగా ప్రజల ఆశీస్సులు నాకు ఉన్నాయని నిర్భయంగా చెబుతున్నాను దయచేసి ప్రజాసేవకుడిగా ఒక అవకాశం ఇవ్వండి సేవా చేసుకునే భాగ్యం కలిగించండి.


# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

## ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్



’యుఫోరియా’తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా’కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు’లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.

# ఫైర్ మీదున్నా... నిశ్శబ్దంగా పనిచేస్తున్నా! : రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తర్వాతి సినిమా కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ యాక్షన్ డ్రామా ‘పెద్ది’ కోసం ఆయన కఠినంగా కసరత్తులు చేస్తున్నారు. తాజాగా జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలను పంచుకున్న చరణ్.. “ఫైర్ మీదున్నా... నిశ్శబ్దంగా పనిచేస్తున్నా!!! తర్వాతి సవాల్‌కు సిద్ధం” అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సినిమా షూటింగ్ అత్యంత వేగంగా జరుగుతోంది. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఆ షెడ్యూల్‌లో రామ్ చరణ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారని సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రశంసించారు. ఈ నెలాఖరు నాటికి సినిమా టాకీ పార్ట్ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉందని సమాచారం. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన భారీ సెట్‌లో, ప్రముఖ స్టంట్ మాస్టర్ శామ్ కౌశల్ ఆధ్వర్యంలో ఓ కీలకమైన ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇందులో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# హిట్టు కొట్టి చూపించా వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా : శర్వానంద్



‘నారీ నారీ నడుమ మురారి’తో చెప్పి మరీ హిట్టు కొట్టాన’ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. ‘ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా ’చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ’ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# సౌత్ స్టార్ హీరో నన్ను అవమానించాడు: తమన్నా

తెలుగు చిత్ర పరిశ్రమలో మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దాదాపు పదిహేను సంవత్సరాలకు పైగా హీరోయిన్‌గా కొనసాగుతూ, టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. కథానాయికగా మాత్రమే కాకుండా, ఐటెం సాంగ్స్‌లోనూ తనదైన స్టైల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా తన కెరీర్‌లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని బయటపెట్టింది.

ఒక సినిమా షూటింగ్ సమయంలో తనను ఓ బోల్డ్ సీన్ చేయమని అడిగారని, అందులో ఇంటిమసీ ఎక్కువగా ఉండటంతో తాను అసౌకర్యంగా భావించి నిరాకరించినట్లు చెప్పింది. ఆ విషయం సదరు సౌత్ స్టార్ హీరోకు నచ్చలేదని, సెట్‌లో అందరి ముందే తనపై అరిచి, హీరోయిన్‌ను మార్చేయాలని పేర్కొంటూ, అవమానించాడని తెలిపింది. ఆ సమయంలో తనకు తీవ్రంగా బాధ కలిగిందని తమన్నా వెల్లడించింది. అయితే ఆ హీరో తర్వాత తన వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పినట్లు కూడా తెలిపింది. అయినా, ఆ హీరో ఎవరో మాత్రం చెప్పకపోవడంతో అభిమానుల్లో ఆసక్తి, చర్చ మొదలయ్యాయి.



# బాలీవుడ్‌లో రెహమాన్ వ్యాఖ్యల దుమారం..

## తిరిగి హిందువుగా మారాలన్న వీహెచ్‌పీ



ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా స్పందించింది. రెహమాన్ తిరిగి హిందూ మతంలోకి మారితే మంచిదని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ వ్యాఖ్యానించారు.ఇటీవల బీబీసీ ఏషియన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు అవకాశాలు తగ్గాయని, దీనికి ఇండస్ట్రీలో మారిన ‘పవర్ షిఫ్ట ఒక కారణమైతే, ‘మతతత్వం’ కూడా మరో కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. ఈ విషయం తనకు నేరుగా ఎవరూ చెప్పకపోయినా, పుకార్ల రూపంలో తెలిసిందని పేర్కొన్నారు.రెహమాన్ వ్యాఖ్యలను వినోద్ బన్సల్ తప్పుబట్టారు. “తనకు ఎందుకు పని దొరకడం లేదో ఆత్మపరిశీలన చేసుకోకుండా, మొత్తం పరిశ్రమ వ్యవస్థను నిందించడం సరికాదు. ఒకప్పుడు హిందువుగానే ఉన్న రెహమాన్ ఇలాంటి వ్యాఖ్యలతో ఏం నిరూపించాలనుకుంటున్నారు?” అని ఆయన పశ్నించారు.మరోవైపు, రెహమాన్ వ్యాఖ్యలతో సినీ పరిశ్రమలోని కొందరు విభేదించారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ స్పందిస్తూ.. హిందీ పరిశ్రమలో మతపరమైన వివక్ష లేదని, దిలీప్ కుమార్ (యూసుఫ్ ఖాన్), షారుఖ్ ఖాన్ వంటి ఎందరో కళాకారులు అగ్రస్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక ప్రముఖ నిర్మాత-దర్శకుడు కూడా రెహమాన్ వ్యాఖ్యలను ‘చౌకబారు విమర్శ’గా కొట్టిపారేశారు. రెహమాన్ సంగీతంలో నాణ్యత తగ్గడం, అధిక ఫీజు డిమాండ్ చేయడం, ఆలస్యంగా పాటలు ఇవ్వడం వల్లే అవకాశాలు తగ్గాయని, అంతేకానీ మతపరమైన కోణం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలతో హిందీ చిత్ర పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది.